# విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ

9వ అంతస్తు, ఉడా ఉద్యోగ్‌భవన్, సిరిపురం, విశాఖపట్నం- 530 003

రి.క.నెం.77/ 13 /ఎస్టేట్ ఐ-1 తేది. 25-10-2013

## బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టం, 1975 క్రింద వుడా వారికి మరియు ఉపాధ్యక్షులు, వుడా వారికి నిర్వచింపబడిన అధికారములను అనుసరించి తెలియపరచడమేమనగా

సంస్థకు సంబంధించి అమలులో వున్న చట్టము మరియు సంస్థ నియమ నిబంధనలకు విరుద్ధముగా కొందరు వ్యక్తులు వాస్తవాలను వక్రీకరించిన మరియు మోసపూరితమైన వివరాలను సమర్పించి ఇటీవలి కాలములో వుడా వారి నుండి అభివృద్ధి చేసిన నివేశన స్థలాల కేటాయింపు పొందియున్నారు. అట్టి కేటాయింపుల విషయమై ప్రభుత్వమువారికి సమగ్ర నివేదిక సమర్పించియుండగా ప్రభుత్వమువారు సదరు నివేదిక అంశాలపై నిఘా మరియు అమలు (విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు) విభాగమువారిచేత విచారణకు ఆదేశించియున్నారు. పై విధముగా జరిగిన అక్రమ కేటాయింపుల పరిశీలనపై నియమించబడిన కమిటీవారు వాస్తవాలను అధ్యయనం చేసి వుడా బోర్డుకు సమర్పించగా సదరు కేటాయింపులలో అక్రమాలు జరిగినట్టుగా నిర్ధారించి అక్రమంగా, చట్టవిరుద్ధముగా, అసాధారణ పద్ధతుల్లో జరిగిన ఈ కేటాయింపులను రద్దు పరచుటకు వుడా బోర్డు వారు తీర్మానము నెం.54 తేదిః 5-8-2013 ద్వారా తీర్మానించియున్నారు.

ఇదే విషయమై అట్టి విధముగా కేటాయింపులు పొందిన వారినుండి వివరణ కోరుతూ అందుబాటులో వున్న చిరునామాల ఆధారముగా ఇప్పటికే పోస్టు ద్వారా షోకాజ్ నోటీసులను పంపియున్నాము. కాని సదరు చిరునామాలలో అట్టి వ్యక్తులు లేరన్న కారణముపై షోకాజు నోటీసులు తిరిగి వచ్చినవి. మరియు సదరు కేటాయింపుదారుల జాబితాలను వుడా వెబ్‌సైటు **www.vuda.gov.in** లో కూడా పొందుపరచియున్నాము.

కావున పైన పేర్కొన్న షోకాజు నోటీసులలో ప్రస్తావించబడియున్న కేటాయింపుదారులు ఏవైనా సమాచారము/ సంజాయిషీలను కలిగియున్న యడల పై వెబ్‌సైటునందు వారికి ఉద్దేశించబడిన షోకాజు నోటీసులను చూసుకుని వారి సమాచారము/ సంజాయిషీలను ఈ ప్రకటన వెలువడిన పదిహేను (15) దినములలోగా ఈ కార్యాలయమునకు కార్యాలయపు పనివేళలలో తెలియపరచుకోవచ్చని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

సం/- డా.యన్. యువరాజ్
ఉపాధ్యక్షులు
ఉడా, విశాఖపట్టణం.